చదువే అన్ని సమస్యలకు పరిష్కారం

- జిల్లా కో ఆపరేటివ్ అధికారి నీరజ
- పాఠశాలల్లో 'స్ఫూర్తి' కార్యక్రమం

గిర్మాజీపేట: మాట్లాడుతున్న అధికారి నీరజ

గిర్మాజీపేట, ఫిబ్రవరి 22: చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగి బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారి నీరజ సూచించారు. ఎంఈవో గంప అశోక్‌కుమార్ సమక్షంలో వివిధ శాఖల అధికారులు మట్టెవాడ తదితర ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతుల విద్యార్థులకు 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీయ నియంత్రణ, సమస్యల పరిష్కారం, సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం రావుల భాస్కర్, సామాజికవేత్త డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి

కరీమాబాద్: విద్యార్థులు చిన్నతనం నుంచే అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మామునూరులోని జడ్పీహెచ్ఎస్‌లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పిల్లలు మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్, డాక్టర్ అన్వేషి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్, మండల పరశురాములు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఖిలావరంగల్: విద్యార్థి దశ నుంచే జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారి విజయసారథి అన్నారు. శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. పోటీ ప్రపంచానికి దీటుగా అలవాట్లు, పద్ధతులు మార్చుకొని ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో దేశం గర్వించేలా ఎదగాలని సూచించారు. హెచ్ఎం పూస నరేంద్రస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్, రంగాచారి, సంపత్, ధనలక్ష్మి, కవిత, సుజాత, సుహాసిని, స్వప్న, భవాని, సీఆర్పీ రజిని పాల్గొన్నారు. అలాగే, ఖిలావరంగల్, బొల్లికుంట, శివనగర్, చింతల్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కూడా స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఒత్తిడిని జయించే విధంగా అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

దుగ్గొండి/పర్వతగిరి, ఫిబ్రవరి 22: మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా రష్మిత, డీఈవోగా నాగరాజు, ఎంఈవోగా యశ్వంత్, ఉపాధ్యాయులుగా స్నేహిత, సాయికేశవ, రష్మిత వ్యవహరించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి తోటి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం, క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాస్, గీత, సుమలత, సుధీర్, కుమార్, కమల, గంగాధర్, వీణజ్యోతి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు. పర్వతగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఉపాధ్యాయ వేషధారణలో పిల్లలకు ఉత్సాహంగా పాఠాలు బోధించారు. అనంతరం హెచ్ఎం పాక రమేశ్‌బాబు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SSC సర్టిఫికెట్లు పోయినవి

నేను, మాడిశెట్టి అఖిల D/o రవి, వృత్తి: విద్యార్థిని R/o భీమారం, మం॥ హన్మకొండ. తేది.11-02-2025న హైదరాబాద్ వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో భూజీపేట రైల్వేస్టేషన్‌లో దిగి భీమారం వెళ్లే సమయంలో నాయొక్క SSC MEMO, Study Certificates పోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన చో సంప్రదించగలరు. సెల్ నెంబర్: 9121666096

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

PLOT FOR SALE

★రాయగిరి కమాన్ దగ్గరలో వనమాలి టౌన్‌షిప్‌లో 133 Sq.yds., E/F ప్లాట్, 30 Ft. Road, LRS Rs. 1,000/- Paid, గజం: 6,000/-. Ph: 8897542838.
NT-1796

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- మొదటి విడతలో పది సర్కారు బడుల ఎంపిక
- ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి
- అధికారుల సమీక్షలో కలెక్టర్ సత్యశారద

కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 22: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం ఆమె జిల్లాలోని 16 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పీఎంశ్రీ పథకంలో మొదటి విడతలో పది ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన రూ. 2,74,15,000 నిధులతో ఎల్ఈడీ లైట్లు, పచ్చదనం, వర్మీకంపోస్ట్, కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ, స్వచ్ఛతనం, వైజ్ఞానిక క్షేత్రస్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే, రెండో విడతలో ఆరు స్కూళ్లకు రూ. 20,25,500 మంజూరైనట్లు చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వర్మీకంపోస్టులు, ఇంకుడు గుంతల ఏర్పాటు, జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో మార్చి మొదటి వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో డీఆర్డీవో కౌసల్యాదేవి, డీహెచ్‌వో సంగీతలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 13 దరఖాస్తులు

కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి 13 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో డీఎస్సీడీవోకు సంబంధించినవి ఏడు, సంక్షేమ శాఖకు ఐదు, జడ్పీకి ఒకటి వచ్చినట్లు చెప్పారు. మానవతా దృక్పథంతో ఫిర్యాదులు, దరఖాస్తులు పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు ఏర్పాట్లు చేయాలి

రంజాన్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వచ్చే నెల 2న ప్రారంభం కానున్న రంజన్ మాసం నేపథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలతో ఆమె సమీక్షించారు. మసీదులు, ఈద్గాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వీధిదీపాలకు మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేశ్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, బల్దియా ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు పాల్గొన్నారు.

శంభునిగుడిని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 22: మధ్యకోటలోని స్వయంభూ శ్రీశంభులింగేశ్వరస్వామి (శంభుని గుడి) దేవస్థానాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత శనివారం రాత్రి సందర్శించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చేపట్టనున్న పనులపై చర్చించారు. కాగా, దేవస్థానానికి వచ్చే ఆదాయానికి ఈవో, ఇన్‌స్పెక్టర్ కుమ్మక్కై గండి కొడుతున్నారని స్థానిక నాయకుడు బైరబోయిన శివాజీ అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి సోమవారం వందల సంఖ్యలో భక్తులు వచ్చి అర్చనలు, అభిషేకాలు చేస్తున్నారని, టికెట్లు మాత్రం నామమాత్రంగా ఇస్తున్నారని ఆరోపించారు. టికెట్ల కోసం శాశ్వత ఉద్యోగిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.

రైలు కిందపడి ఒకరికి తీవ్రగ్రాయాలు

నెక్కొండ, ఫిబ్రవరి 22: నెక్కొండ రైల్వేస్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలులో నుంచి ఒకరు దిగుతూ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. వరంగల్‌లోని రామన్నపేటకు చెందిన వోడపెల్లి పవన్‌కుమార్(44) శుక్రవారం నెక్కొండ స్టేషన్‌లో రైలు దిగుతుండా జారి పడ్డాడు. గాయపడిన అతడిని వెంటనే 108 అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అతడి వద్ద లభించిన సెల్‌ఫోన్, బ్యాగును ఆసుపత్రిలో వారి బంధువులకు అప్పగించినట్లు సిబ్బంది తెలిపారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

ఖానాపురం/రాయపర్తి, ఫిబ్రవరి 22: ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో ఆదివారం తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలిపారు. తెలంగాణ గురుకులాల్లో 5 నుంచి 9వ తరగతిలో చేరే విద్యార్థులకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు 9.30 గంటల్లోగా సైనిక్‌స్కూల్‌కు చేరుకోవాలని సూచించారు. అలాగే, రాయపర్తిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గురుకుల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత తెలిపారు.

అనారోగ్యంతో గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ మృతి

కోర్నేల్(ఫైల్)

కాశీబుగ్గ, ఫిబ్రవరి 22: వరంగల్ 18వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ ఏకుల కోర్నేల్(75) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు వరంగల్ కార్పొరేషన్‌లో 2000 సంవత్సరం నుంచి 2005 వరకు కార్పొరేటర్‌గా పని చేశాడు. ఆయన మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. కోర్నేల్‌కు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు.

సుందర్‌రాజ్ గెలుపు కోరుతూ ప్రచారం

నర్సంపేట/దుగ్గొండి, ఫిబ్రవరి 22: వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్ గెలుపు కోరుతూ మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ఆధ్వర్యంలో శనివారం దుగ్గొండితోపాటు నాచినపల్లి, లక్ష్మీపురంలోని పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. సుందర్‌రాజ్‌కు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే, మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, బీసీ నేత డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు.

రైతులకు అందుబాటులో యూరియా

ఖానాపురం, ఫిబ్రవరి 22: పాకాల ఆయకట్టు రైతులకు పరిపడా యూరియా అందుబాటులో ఉందని ఏవో శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని సొసైటీ ఎరువుల కొనుగోలు కేంద్రాలు, ఆగ్రోస్ సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద యూరియా విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. పంట కాలం పూర్తయ్యే వరకూ కొరత లేకుండా యూరియా అందిస్తామన్నారు.

నాటిక పోటీలు ప్రారంభం

వర్ధన్నపేట, ఫిబ్రవరి 22: భారతీయ నాటక కళాసమితిలో 51వ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలు పట్టణంలో శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారు 'స్వేచ్ఛ' నాటికతోపాటు డీఎల్ కాంతారావు పోస్టల్ ఉద్యోగుల కళాపరిషత్ మారీసుపేట, తెనాలి పట్టణానికి చెందిన కళాకారులు 'ది లెస్సన్' నాటిక ప్రదర్శించారు.

చెవిటి, మూగ వ్యక్తి అదృశ్యం

నర్సయ్య(ఫైల్)

ఖానాపురం, ఫిబ్రవరి 22: మూగ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలోని బుధరావుపేటలో జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గిరిగాని శ్రీను పుట్టుకతో మూగ, చెవిటి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ నెల 21న రాత్రి సమయంలో మూత్రవిసర్జన కోసం ఇంటి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వారు 8712685234, 8712585025 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

ట్రేడ్ లైసెన్స్ లేని షాపుల సీజ్

నర్సంపేట, ఫిబ్రవరి 22: పట్టణంలో ట్రేడ్ లైసెన్స్‌లు లేని పలు షాపులను మున్సిపల్ అధికారులు శనివారం సీజ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని పలు వర్తక, వాణిజ్య, వ్యాపార దుకాణాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు. ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోని షాపులను గుర్తించి సీజ్ చేసి యజమానులకు సూచనలు చేశారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

15 కిలోల ఎండు గంజాయి పట్టివేత?

పర్వతగిరి, ఫిబ్రవరి 22: మండలంలోని చింతనెక్కొండ క్రాస్‌రోడ్డు సమీపంలో సుమారు 25 కిలోల ఎండు గంజాయిని శనివారం పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. పర్వతగిరి ఎస్సై బోగం ప్రవీణ్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా గంజాయి తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కరీమాబాద్, ఫిబ్రవరి 22: ఈ నెల 20 గవిచర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న ఐనవోలు మండలం గర్నిపల్లికి చెందిన జహంగీర్ పాషా శనివారం మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి అమీర్ అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గీసుగొండ, ఫిబ్రవరి 22: మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన గువ్వాడి సురేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని వ్యాపారవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు వీరగోని రాజ్‌కుమార్, మర్రెరెడ్డి, సురేశ్, రవి, ప్రశాంత్ ఉన్నారు.

ఆర్‌యూబీ రోడ్డు గుంతలమయం

ఆర్‌యూబీ రోడ్డులో ఏర్పడిన గుంతలు

సంగెం, ఫిబ్రవరి 22: మండలంలోని ఎల్గూర్‌రంగంపేట రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఏడాది కాకముందే రోడ్డులో గోతులు ఏర్పడ్డాయి. అందు లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వరంగల్-విజయవాడ రైలు మార్గంలో ఉన్న ఎల్గూర్ రంగంపేట రైల్వేగేట్ మూడో లైన్ వేస్తున్న క్రమంలో గేట్‌ను తొలగించి ఆర్‌యూబీ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో ఆర్‌యూబీని నాసిరకంగా నిర్మించడంతో అనతి కాలంలోనే దెబ్బతిన్నది. గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తున్నదని మొండ్రాయి, ముమ్మిడివరం, గొల్లపల్లి, నల్లబెల్లి, నార్లవాయి, బాలునాయక్‌తండా గ్రామాల ప్రజలు అంటున్నారు. రాత్రి సమయంలో ఆర్‌యూబీ వద్ద ఇబ్బందులు రెట్టింపు అతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఆర్‌యూబీ వద్ద రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 22: ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వర్ధన్నపేటలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి ఇస్లావత్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. విద్యార్థుల స్కాలర్‌షిప్ నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. దీనివల్ల పేద కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు నవీన్, రాజ్‌కుమార్, సురేశ్, రంజిత్, అక్షయ్, అఖిల్, మణి, సాయి, సుజిత్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తతో అనేక ఉపయోగాలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి

పర్వతగిరి, ఫిబ్రవరి 22: తడి, పొడి చెత్తతో గ్రామ పంచాయతీలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని కార్యదర్శి బీ సునీల్ తెపారు. ప్రజ్వల్(మారీ) సంస్థ ఆధ్వర్యంలో జనగామ జిల్లా మేకలగట్టు గ్రామం నుంచి 50 మంది రైతులు శనివారం వడ్లకొండలోని డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు. అనంతరం వేరు చేసి తడి చెత్తను వానపాముల ద్వారా వర్మీకంపోస్టు (సేంద్రియ ఎరువు) తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువును రైతులకు విక్రయించడం ద్వారా గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరుతోందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు యూనిట్ మేనేజర్ హిమ వర్షిణి, ప్రజ్వల్ ప్రాజెక్టు ఇన్‌చార్జి మూడు వెంకన్న, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, సాక్స్ పంపిణీ

విద్యార్థులకు షూ, సాక్స్‌లు పంపిణీ చేస్తున్న రఘోత్తంరెడ్డి

నెక్కొండ, ఫిబ్రవరి 22: మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు రిటైర్డ్ ఎల క్ట్రికల్ ఏఈ రఘోత్తంరెడ్డి శనివారం షూ, సాక్స్ పంపిణీ చేశారు. హెచ్ఎం జాన్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో రత్నమాల హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు షూ, సాక్స్‌లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు గోరంటల వెంకట నారాయణ, నేతుల సారంగపాణి, పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, ఈదునూరి యాకయ్య, కందిక చెన్నకేశవులు, అల్లి యాదగిరి, కమాలకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భిక్షపతి, భారతి, మాలతి, భద్రు, రాజేందర్, కుమార్, ఐలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిత్ర కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆర్థిక సాయం అందజేస్తున్న దీన్‌దయాళ్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 22: ఉపాధి కరువై కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న చిత్ర కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా క్రియేటివ్ ఆర్టిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకుడు సరిగోమ్ముల దీన్‌దయాళ్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన చిత్రకళాకారుడు ఎర్ర రవీందర్ కూతురు వివాహం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిస్టు అసోసియేషన్ తరపున రూ. 40 వేల ఆర్థిక సాయం అందించారు. రవీందర్ గతేడాది అనారోగ్యంతో మరణించినట్లు తెలిపారు. ఒకప్పుడు వరంగల్‌లో 500లకు పైగా చిత్రకళాకారులు ఉండేవారని, ప్రస్తుతం 20 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. మిగితా వారంతా సరైన జీవనోపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రకళాకారులకు ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండపాక మధు, కార్యదర్శి కబారి శ్రీనివాస్, కోశాధికారి మొగిలిచర్ల శివప్రసాద్, ఉపాధ్యక్షుడు జట్టి శ్రీశ్రీ, జాయింట్ సెక్రటరీ రెడ్డి జగదీశ్వర్, ప్రతినిధులు వెంకన్న, చిన్న, నర్ర సాగర్, మాడిశెట్టి రమేశ్, ఐత రాజేశ్, శ్యామ్, రామకృష్ణ, సత్యం రాజేశ్, చందర్, ప్రవీణ్, చందర్, వెంకట్, సాంబయ్య పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 22: కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వల చేసి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, దూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, డాక్టర్ గోనె జగదీశ్వర్, లక్ష్మణ్, కొమురయ్య, వైకుంఠం పాల్గొన్నారు.